ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -125 | పేజీలు - 15 | వెల - 03/- | ఆదివారం17 ఆగస్టు 2025

## బీజేపీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక నేడే!




**న్యూఢిల్లీ,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్)** ఉప రాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎంపిక ఆదివారం జరిగే అవకాశం ఉంది. నేడు జరిగే ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అభ్యర్థిని ఎంపిక చేసి, అభ్యర్థి పేరును సోమవారం ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది. ఈ రేసులో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, గుజరాత్ గవర్న ర్ దేవవ్రత్ ఆచార్య ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం.

## అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్
### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్




**వాషింగ్టన్,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్)** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం మిగతా2లో...



## ఉచిత బస్ టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్

**అమరావతి,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని మిగతా2లో...

## నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

### లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్
### నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
### సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన



**న్యూఢిల్లీ/పాట్నా,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్)** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా మిగతా2లో...



## రజినీకాంత్ స్టైలే వేరు

### నేటి తరంలోనూ రజనీకి అభిమానులు
### అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

**అమరావతి16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్):** అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ-సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మిగతా2లో...

## అధర్మం ఎంత బలంగా ఉన్నా అతి తాత్కాలికమే..

### వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్)**పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో రిగ్గింగ్ చేసి టీడీపీ గెలిచిందని వైసీపీ ఆరోపిస్తున్న వేళ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధర్మం ఎంత బలంగా ఉన్నా.. అది తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ధర్మం ఎంత నెమ్మదిగా వెళ్లినా అది శాశ్వతమని స్పష్టం చేశారు. శ్రీకృష్ణుని జీవితమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. కృష్ణాష్టమని సందర్భంగా వైఎస్ జగన్ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో టీడీపీ అక్రమాల గురించి ఆయన పరోక్షంగా స్పందించారు. పులివెం దులలోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట జడ్పీటీసీ మిగతా2లో...

## ఏపీలో ఉగ్రలింకుల కలకలం


2లో

## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

### - రేపు ప్రధాని మోడీతో భేటీ



**న్యూఢిల్లీ,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్)** :భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా మిగతా2లో...



2లో

## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

## బలహీనపడ్డ అల్పపీడనం


2లో

## సూపర్ హిట్ ఎలా అయ్యింది..?

### - ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన షర్మిల



**అమరావతి,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్) :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా అయ్యిందని ఏపీ సీఎం చంద్రబాబును ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిలదీశారు. 20 లక్షల ఉద్యోగాల్లో ఒక్కరికైనా ఇచ్చారా? నెలకు రూ.3వేల భృతి ఏ ఒక్క నిరుద్యోగికైనా అందిందా ? 18 ఏళ్లు నిండిన ఒక్క మహిళకైనా నెలకు రూ.15 వందలు అకౌంట్ లో పడ్డాయా అని ప్రశ్నించారు.అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారని.. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారని వైఎస్ షర్మిల విమర్శించారు. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండా పంగనామాలు పెట్టారని మండిపడ్డారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు పథకంలో కోత పెట్టారని.. రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలకు సరిపెట్టారని అన్నారు. మూడు సిలిండర్లు ఎంత మందికి అందుతున్నాయో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. 14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ హామీలను ఉద్ధరించామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు అని విమర్శించారు.సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం మిగతా2లో...

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా..వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణి ంచాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

# ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్య్రం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

# నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు.బీహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు.వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామ న్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# రజనీకాంత్ స్టైలే వేరు

(మొదటి పేజీ తరువాయి)

మెప్పించాలని ఆకాంక్షించారు. వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని -టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానాయ కుడు రజనీకాంత్. నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు.ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సం పూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

# అధర్మం ఎంత బలంగా ఉన్నా అతి తాత్కాలికమే..

(మొదటి పేజీ తరువాయి)

సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేశారని ఇటీవల జగన్ ఆరోపించారు. పులివెందుల ఉప ఎన్నికలో 15 పోలింగ్ బూత్‌లు ఉండగా, వాటిలో వైసీపీ ఏజెంట్లను అస్సలు ఉండనివ్వలేదని అన్నారు. ఏ ఒక్క ఏజెంట్‌ను బూత్ దగ్గరకు రానివ్వకుండా ఆపేసి రిగ్గింగ్ చేశారని ఆరోపించారు. మీ పరిపాలన మీద మీకు విశ్వాసం ఉంటే.. మీరు ప్రజలకు మంచి చేశారని నమ్మితే వారు మీకు ఓటు వేస్తారనుకుంటే పులివెందుల ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే విడుదలైన ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించిన సంగతి తెలిసిందే.

# నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

# ఏపీలో ఉగ్రలింకుల కలకలం



- జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థతో నూర్ మహమ్మద్ వాట్సాప్ చాటింగ్
- నిందితుడికి కదిరి కోర్టు రిమాండ్.. కడప జైలుకు తరలింపు

**హైదరాబాద్,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్(40) పాకిస్తాన్ ఉగ్రసంస్థలతో లింకులు కలిగి ఉండటం తీవ్ర కలకలం రేపింది. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి పక్కా సమాచారంతో ధర్మవరం పోలీసులు అప్రమత్తమై నూర్ మహమ్మద్‌పై నిఘా ఉంచారు. నిందితుడు జైషే మహమ్మద్ సంస్థకు చెందిన వాట్సాప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నాడని, అందులోని నంబర్లకు వాట్సాప్ చాటింగ్, కాల్స్ చేసినట్టు నిఘాసంస్థలు గుర్తించాయి. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేలా వ్యాఖ్యలు చేసినట్టు ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి నిందితుడి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించిన పోలీసులు ఆ ఇంట్లో సోదాలు చేసి.. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.నిందితుడికి సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ దవాఖానలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా.. న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని పోలీసులు కడప జైలుకు తరలించారు. నూర్ మహమ్మద్ నిషేధిత ఉగ్రవాద సంస్థల గ్రూపుల్లో ఉన్నట్టు గుర్తించినట్టు డీఎస్పీ నర్సింగప్ప తెలిపారు. కొన్ని సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడిం చారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత నిందితుడు పాకిస్తాన్ లోని ఉగ్ర సంస్థలతో ఎక్కువ సార్లు ఫోన్ మాట్లాడినట్టు సమాచారం. నూర్ మహమ్మద్‌ను భార్య కొన్నిరోజుల క్రితం వదిలేయడంతో, తాడిపత్రిలో మరో మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నట్టు గుర్తించారు.

# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్

**న్యూఢిల్లీ,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్):** రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయ ంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారి కంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించన ప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపురలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు- తెలుస్తోంది.




# సూపర్ హిట్ ఎలా అయ్యింది..?

(మొదటి పేజీ తరువాయి)

హాస్యాస్పదమని షర్మిల మండిపడ్డారు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు చేసింది ఘరానా మోసమని విమర్శించారు. రాష్ట్రంలో సంక్షేమం సన్నగిల్లింది. అభివృద్ధి అటకెక్కింది. సుపరిపాలన కొండెక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో హామీలు ఘనం.. అమలు మాత్రం అరచేతిలో వైకుంఠమని ఎద్దేవా చేశారు. అంతకుముందు పులివెందుల ఉప ఎన్నిక ఫలితాలపై వైఎస్ షర్మిల స్పందించారు. గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసిందని అన్నారు. జగన్‌కు, చంద్రబాబుకు పెద్ద తేడా లేదని తెలిపారు. కుప్పంలో ఆనాడు జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే.. ఈనాడు పులివెందులలో చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఇద్దరు కలిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో తాలిబన్ల లెక్క వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు కలిసి ప్రధాని మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని దుయ్యబట్టారు.మరోవైపు మోదీ ఓటు చోరీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే ఇద్దరు నాయకులు నోరు ఎత్తడం లేదని షర్మిల అన్నారు. ఎందుకంటే ఒకరిది బహిరంగ పొత్తు. మరొకరిది అక్రమ పొత్తు అని వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ఎంపీలు మొత్తం బీజేపీకి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక

**లాహోర్,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్)** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

# బలహీనపడ్డ అల్పపీడనం

**విశాఖపట్నం,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్) :** అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు- చెప్పారు. ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు- విశాఖ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.



# పోరాట యోధులను విస్మరించిన మోడీ

## స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ




**విజయవాడ,16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్) :** స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపో వడం శోచనీయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐదీ తిరుగులేని పాత్ర.. ఆర్ఎస్ఎస్ కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆర్ఎస్ఎస్ ను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించడం సీపీఐ ఖండిస్తోంది.. దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని ప్రస్తావించారు.. అయితే, 50 కోట్ల మంది వరకు బియ్యం, గోధుమలు, ఉచిత రేషన్ కార్డుల ద్వారా ఎందుకు పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి అని డిమాండ్ చేశారు. 196 టీ-ఎంసీల నీరు నిల్వ చేయాలి.. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని సీపీఐ రామకృష్ణ కోరారు. ఇక, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తేల్చి చెప్పారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ఒక అంబక్ ప్రాజెక్ట్.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం సీపీఐ స్వాగతిస్తోంది.. ఆర్టీసీలో 3 వేల బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి.. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కళాశాలలో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ రామకృష్ణ డిమాండ్ చేశారు.

# కుప్పం వాల్మీకి భవన్ పనులు నిలిచిపోయి 9 ఏళ్లు

# డంపింగ్ యార్డ్‌గా మారిన ప్రాంగణం

## వాల్మీకి కులస్థులని మరచిన పాలకులు







**కుప్పం, 16 ఆగస్ట్,( రిపబ్లిక్ న్యూస్)**
కుప్పం నియోజకవర్గంలో వాల్మీకి సమాజం కోసం నిర్మాణం జరుగుతున్న వాల్మీకి భవన్, గత తొమ్మిది సంవత్సరాలుగా పూర్తికాక నిలిచిపోవడంతో, ప్రాంగణం డంపింగ్ యార్డ్‌గా మారింది. స్థానిక వాల్మీకి కుటుంబ సభ్యులు ఈ పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2014లో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, అప్పటి ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు టిడిపి నాయకులు మరియు అప్పటి జిల్లా కలెక్టర్ ప్రదుమ్న సార్ సహకారంతో, గుడిపల్లి మండలంలోని %P.S%. హాస్పిటల్ సమీపంలో సబ్ నేషనల్ హైవే పక్కనే 3 కోట్ల రూపాయల విలువైన 1.5 ఎకరాల భూమి కేటాయించబడింది. భవన నిర్మాణానికి 2 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. 2015లో ప్రారంభమైన ఈ పనులు ఇప్పటివరకు కేవలం 50%–%60 శాతం మాత్రమే పూర్తయ్యాయి. 13 నెలల క్రితం టిడిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చినా, ఈ భవన పనులపై చర్చ లేకపోవడంపై సమాజ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వేంపెంట గ్రామ ప్రజలందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు,మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, గ్రామ టీడీపీ నాయకులు:

**పాములపాడు ఆగస్టు 16 రిపబ్లిక్ న్యూస్:**-పాములపాడు మండలంలోని, వేంపెంట ప్రజలందరికీ, మరియు దేశ ప్రజలందరికీ సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, గ్రామ టిడిపి నాయకులతో కలిసి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేంపెంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ నులక సౌశీల్య, ఎంపీటీసీ బోనాల నాగలక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులతో కలిసి, మరియు మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ(మెయిన్) పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ బోనపల్లె సురేష్, వైస్ చైర్మన్ దాసరి సాలమ్మ, ప్రధానోపాధ్యాయులతో కలిసి 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తాడు లాగి, జాతీయ జెండాలను



ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎంలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు వేంపెంట గ్రామ సచివాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్న టీడీపీ నాయకులు ఎంపీటీసీ బోనాల నాగలక్ష్మమ్మ,స్కూల్ చైర్మన్ సౌశీల్య,నుబ్బారావు,రాజేష్,ప్రసాద్,బోనవల్లె వినయ్,బోనాల భాస్కర్,డీలర్ మధు,నాగేశ్వర్ నాయక్, నులక స్వాములు,సుందరాజు,జనసేన శేషు,మొగిలి శ్రీను, సుబ్బారాయుడు,సచివాలయ సిబ్బంది,హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన జనసేన నాయకులు.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు16 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు, సిఎం సహాయ నిధి చెక్కులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సిఫారసుతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన పెనుగంచిప్రోలు మండలంలోని ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు విడుదలయ్యాయి. సుమారు 3,00,000 /- (మూడు లక్షలు) రూపాయల విలువ గల చెక్కులను వసంత విహార్ ఫంక్షన్ హాల్ నందు లబ్ధిదారు లకు జనసేన నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ బాధితులందరి తరఫున వైద్య ఖర్చుల కోసం సిఫారసు చేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభానుకు, నిధులు విడుదల చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన అల్లూరి ప్రసాద్ కు రూ 51,487/–, అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కొత్తపల్లి ప్రసాద్ కు రూ 65,100 /–, కొణకంచి గ్రామానికి



చెందిన గజ్జి సురేష్ కుమార్తె కు రూ. 26,218/– సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన పసుపులేటి జగదీష్ కు రూ. 25541/– ముండ్లపాడు గ్రామానికి చెందిన గుడిపాటి లక్ష్మి నరసమ్మ కు రూ. 47,440 /– నెల్లూరి సీతమ్మ కు రూ. 80,000 /– మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కష్ట కాలంలో ఈ మద్దతు అందినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కు ఉప ముఖ్యమంత్రి కు, కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల వైస్ ఎంపిపి గుంటుపల్లి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షుడు యలమందల నరసింహారావు, జనసేన పార్టీ జిల్లా



సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, జనసేన నాయకులు షౌకత్ అలీ, మదాల వీరయ్య చౌదరి, కాకాని పద్మ, అంగజాల కాశీ, గింజుపల్లి నరసింహారావు, లగడపాటి శంకర్, పాల హరి, తుడుము శైలజ, కాకాని పద్మ,న్యాయవాది సామినేని రాము, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు తునికిపాటి శివ, ఉపాధ్యక్షుడు తన్నీరు గోపినాథ్, ప్రధాన కార్యదర్శి వినయ్, పెనుగంచిప్రోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, కొణకంచి గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరేపల్లి నరసింహారావు, జనసైనికులు నరసింహారావు, వెంకట్, ఉదయ్, అభి, లింగ, చారి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇండియన్ ఆర్మీ

## సైనికుడు చెలిమిళ్ళ గ్రామ గోధ.శంకర్ అనుభవాలు.

**పాములపాడు ఆగస్టు 16 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఇండియన్ ఆర్మీ సైనికుడు చెలిమిల్ల గ్రామ గోధ.శంకర్ దేశ ప్రజలందరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ సైనికుడు దేశ రక్షణలో తన 15 సంవత్సరాల విధి నిర్వహణ గురించి తన స్నేహితులతో కలిసి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా పేరు గోధ.శంకర్, తండ్రి శివన్న, తల్లి సావిత్రమ్మ నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, ఉమ్మడి కర్నూలు జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, చెలిమిళ్ళ గ్రామం నాది. నాకు ఆర్మీ అంటే చిన్నతనం నుంచి చాలా ఇష్టం దాని కొరకు నేను ఎంతో కష్టపడి ప్రాక్టీస్ చేసుకుని, ఆర్మీ సెలక్షన్స్ లో సెలెక్ట్ అయి నేను 2011 సంవత్సరం,జనవరి–23 న ఆర్మీలో జాయిన్ అయ్యాను. నేను ఒడిస్సా రాష్ట్రంలోని, గోపాల్పూర్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ సెంటర్లో ట్రైనింగ్ తీసుకున్నాను. ట్రైనింగ్ అయిపోయిన



తర్వాత ఫస్ట్ పోస్టింగ్ పంజాబ్ రాష్ట్రంలోని, జలంధర్ లో చేశాను. తరువాత అస్సాం, తర్వాత జమ్మూ తర్వాత ఢిల్లీ తరువాత ఒడిస్సా, తర్వాత ఢిల్లీ తర్వాత పంజాబ్, పటాన్ కోట్ లో సర్వీస్ చేస్తున్న సందర్భంలో పాకిస్తాన్ మనకి యుద్ధం జరుగుతున్న సందర్భంలో ఆపరేషన్ సింధూరం జరిగింది. దాంట్లో నాకు స్థానం దొరకడం నేను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను, ఆ యుద్ధంలో సాంబ సెంటర్లో యుద్ధం చేసాము ఆ యుద్ధంలో మాకు స్థానం దొరకడం నాకు ఎంతో గర్వంగా ఉన్నదన్నారు. ఆ యుద్ధంలో నాకంటూ ఒక గొప్ప పేరు నేను సంపాదించుకోగలిగాను అన్నారు. ఆ యుద్ధంలో నేను ఉండగా నా కుటుంబం, నా ఫ్రెండ్స్, మా బంధువులు, పోలీస్ డిపార్ట్మెంట్ అందరూ నాకు ఫోన్ చేసి నాకు ఎంతో ధైర్యాన్ని నింపారు. ఆ యుద్ధం నాకు ఎంతో అనుభవాలను నేర్పింది ఈ సింధూర్ యుద్ధం విజయవంతంగా జరిగినందుకు ఎంతో సంతోషంగా ఉన్నది. యుద్ధం ముగిసి తిరిగి నేను ఇంటికి వచ్చినప్పుడు నా ఫ్రెండ్స్ నన్ను ఎంతో గర్వంగా సన్మానం చేసి నన్ను ఆహ్వానించారు. ఆర్మీలో సైనికుడిగా డ్యూటీ చేస్తున్నందుకు మన దేశానికి రక్షణగా ఉన్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన స్నేహితులు సుల్తాన్, బాలు, దిలీప్, రాజ్, వాసు,పఠాన్.షేక్షావలి, శివ కృష్ణ, వెంకటకృష్ణ, కలబండి.మోషే, దక్క.శ్రీకాంత్, మద్దిలేటి, కలబండి.అంకన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కుప్పం లోఘనంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపించబడును





**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 16**కుప్పం పట్టణంలోని ప్యాలెస్ ప్రాంగణంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమైంది. కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీర్వాదంతో ఇందూ జ్ఞాన వేదిక కుప్పం శాఖ వారు ప్రతి సంవత్సరం



కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలు 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు చివరి రోజు స్వామివారి ప్రతిమను ఊరేగించనున్నట్టు తెలిపారు.
ఈ ఊరేగింపులో కుప్పం ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అకాల వర్షాల కారణంగా బ్రిడ్జి ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని బ్రిడ్జిని సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
నారాయణఖేడ్ మండల పరిధిలోని కాంజీ పూర్ తాండాకు వెళ్లే రోడ్డు మార్గంలో గల బ్రిడ్జి గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఏ ఒక్క బ్రిడ్జిని కానీ రోడ్డులను కానీ పట్టించుకోకుండా కనీసం బ్రిడ్జిలను కానీ రోడ్డులను కానీ మరమ్మత్తు చేయలేకపోవడం వలన ఇప్పుడు కురుస్తున్న



అకాల వర్షానికి బ్రిడ్జి ప్రమాదానికి గురైన విషయం తెలుసుకుని బ్రిడ్జిని సందర్శించి మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ కాంజిపూర్ తండా రోడ్డు ను మంజూరు చేయడం జరిగిందనీ అలాగే బ్రిడ్జి కూడా మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే టెండర్లను కూడా పిలుస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు డి.ఈ మధుసూదన్ రెడ్డి,మండల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, జ్ఞానేశ్వర్ పాటిల్, విష్ణు వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్ (కోడిఫారం) లో

# వీధి కుక్కల బెడద

### ఒకే రోజు నలుగురికి కాట్లు వేసిన కుక్కలు

### గుంపులు గుంపులుగా ప్రజల మీదకు విరుచుకుపడుతున్న వైనం







**బషీరాబాద్ ఆగష్టు 16 (రిపబ్లిక్ న్యూస్)**
బషీరాబాద్ మండల కేంద్రంలో కుక్కల బెడద విపరీతంగా ఉంది. ముఖ్యంగా ఇంద్ర నగర్ ( కోడిఫారం ) లో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో
మండల కేంద్రంలోని రోడ్లపైకి వెళ్లా లంటే ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు.స్పెషల్



అధికారి,గ్రామ పంచాయతీ కార్యదర్శిలు పట్టించుకువడంలేదని స్థానిక ప్రజలు, కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీధి కుక్కలు బెడదల నుంచి రక్షించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు16 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణం 25వ వార్డు క్రిస్టియన్ పేటకు చెందిన కొండా ఆనందరావు, రమణ దంపతుల కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును అక్షింతలు వేసి దీవించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



అదేవిధంగా:క్రిస్టియన్ పేటకు చెందిన లక్కమాల వెంకటేశ్వర్లు (లేటు), నాగమ్మ దంపతుల కుమార్తె శ్రావణి వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువుకు అక్షింతలు వేసి దీవించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈ కార్యక్రమంలో 25 వ వార్డు కౌన్సిలర్ కర్ల జోజి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# డా.సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు16 (రిపబ్లిక్ న్యూస్)** దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించేందుకు అవిరళ కృషిచేసిన గొప్ప వ్యక్తుల్లో డా. సర్దార్ గౌతు లచ్చన్న ఒకరని. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశా జ్యోతి డా.సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతో పాటు వివిధ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న పాటుపడ్డారని. ఆయన పాటించిన విలువలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందడుగు వేయాలని సూచించారు. మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# శ్రీ సాయి మేధలో కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు

## - ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ






**తాండూరు ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)** శ్రీ సాయి మేధా విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్ని కృష్ణున్ని ఉయ్యాలలో వేసి టీచర్లు పాటలు పాడుతూ డోలారోహణం చేశారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో వేషాదరణ చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీపడుతూ పెరుగు ఉట్టిని పగలగొట్టారు. దీంతో విద్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు మంజుల రెడ్డి, కల్పన, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్ లో వాజ్పేయి విగ్రహావిష్కరణ






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు16 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా నందిగామ భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్ నందు ఈరోజు వాజ్పేయి విగ్రహావిష్కరణ వర్ధంతి కార్యక్రమం. మునగంటి కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ వాజ్పేయి ప్రధానమంత్రిగా చేసినప్పటి నుండి హైవే విస్తరణ రోడ్లు బాగున్నాయని 2004. లో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు స్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించారని. అయినా ఆనాడే అంధకారం అంతరించిపోతుంది. సూర్యుడు ఉదయిస్తాడు. కమలం వికసిస్తుంది అని చెప్పడం జరిగిందని ఈరోజు భారతదేశ మంతటా కమలం వికసిస్తుందని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజ్పేయి విగ్రహ కమిటీని సన్మానించుకోవడం జరిగింది. కొకన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు. జిల్లా కార్యదర్శి పోరుగంటి నరసింహారావు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్కూరి సుందర్రావు. రూరల్ అధ్యక్షులు. గంటా వెంకట్రావు. కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొత్త సాంబశివరావు. కనితి సుబ్బారావు. బండారు కేదార్నాథ్ శర్మ. షేక్ సైదా. మండవ పిచ్చయ్య. బాదర్ల ఆంజనేయులు. పులిపాటి లక్ష్మణరావు. ఊటుకూరు సత్యనారాయణ గుప్తా. బోనం రామిరెడ్డి. గోటిక్ శివకృష్ణారెడ్డి. జుజ్జూరు మహంకాళి పీఠాధిపతి. నరేంద్ర భూపతి. మనోజు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పంట పొలాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కోడిపెల్లి గోపాల్ రెడ్డి



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 16 (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా పిలుపు మేరకు కథలాపూర్ మండలం దూలూరు గ్రామంలో రైతులతో కలిసి పచ్చని పొలాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు, జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతులకు సబ్సిడీ రూపంలో ఎరువులను ప్రపంచ దేశాల కన్నా తక్కువ ధరలు అందజేస్తున్నారన్నారు. రైతులందరూ భావితరాల కొరకు సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని, పురుగుల మందుల వాడకం తగ్గించాలని సూచించారు. స్వాతంత్ర భారతదేశం కొరకు అనేకమంది త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత రైతులదేనని, మన భారతదేశం ఇప్పుడు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో చాలా గణనీయమైన అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవీందర్, మాజీ సర్పంచ్ దయ లక్ష్మీనర్సయ్య, బిజెపి నాయకులు మీన్ రెడ్డి జలంధర్ రెడ్డి, రాజేష్, రాజు, మోహన్ రెడ్డి, గంగాధర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాధాకృష్ణులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ మందిరంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, మాజీ సర్పంచ్ సంగప్ప,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# వేగ జువెలర్స్ అంటే నాణ్యత మన్నికకు ఒక బ్రాండ్

## అన్ని డిజైన్స్ ఆభరణాలను కలిగిన జ్యువేలరీ సంస్థ వేగ -నాణ్యమైన ఆభరణాలు వినియోగదారులకు అందించాలి

## వేగ జ్యువెలరీ షాప్ ను ప్రారంభించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి







**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 16, (రిపబ్లిక్ న్యూస్):** వేగ జ్యువెలర్స్ అంటే నాణ్యతకు మన్నికకుకు ఒక బ్రాండ్ అని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రాజు రోడ్ లో మాసినేని గ్రాండ్ లో ఏర్పాటు చేసిన వేగ జువెలర్స్ షాప్ ను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... వినియోగదారులకు సరసమైన ధరల్లో ఎంతో నాణ్యమైన మన్నికైన అన్ని డిజైన్స్ తో తయారుచేసిన ఆభరణాలను అందించే జ్యువెలరీ సంస్థల్లో వేగ జువెలర్స్ ప్రముఖంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాంటి పేరు ప్రఖ్యాతలుగాంచిన వేగ జ్యువెలర్స్ షాపు మన అనంతపురంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. వినియోగదారులకు ఎంతో నాణ్యమైన ,మన్నికైన అన్ని డిజైన్స్ తో కూడిన ఆభరణాలను ప్రజలకు అందించాలని నిర్వాహకులను కోరారు. ఆభరణాలు మహిళలకు ఎంతో అలంకారంగా ఉంటాయని అన్నారు. సమాజంలో ఆభరణాలు ధరించని వారు ఎవరు ఉండరు అని అయితే ఆభరణాలను కొనుగోలు చేసే విషయంతో వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆభరణాలు కొనుగోలు విషయంలో వినియోగదారులు ఎంతో ఆలోచన చేసి ఆభరణాల నాణ్యత, మన్నిక,కొలతలు అన్ని ప్రామాణికాలు ఖచ్చితంగా ఉండే జ్యువెలరీ షాపులను ఎంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. వినియోగదారులకు అన్ని రకాల ప్రామాణిక విలువలు కలిగిన ఆభరణాలను,డిజైన్లను అందించే జ్యువెలరీ సంస్థల్లో వేగ ముందు వరుసలో నిలుస్తుందనే నమ్మకం విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. మహిళలకు ఎంతో నమ్మకం,విశ్వాసం కలిగించేలా వేగ జ్యువెలర్స్ ఉంటుందని,మంచి మంచి డిజైన్స్ ఆభరణాలను అందించి మహిళల మన్ననలు పొందాలని ఆ జ్యువెలరీ సంస్థ నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో వేగ జువెలరీ షాప్ మేనేజర్ బాల దుర్గాప్రసాద్,వేగ జ్యువెలరీ షాప్ ఉద్యోగులు ,సిబ్బంది ,పలువురు నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి మహోత్సవం

## డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ ఏర్పాటు -ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్







**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 16,(రిపబ్లిక్ న్యూస్):** భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్నని జిల్లా రెవిన్యూ అధికారి ఏ. మాలోల పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, బి సి కార్పొరేషన్ ఈ డి సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కలెక్టర్, సచిన్ సహార్, బి సి కార్పొరేషన్ డైరెక్టర్లు, బి సి సంఘాల నాయకులతో కలసి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి మహోత్సవం సందర్భంగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ... భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్నని, సమాజం కోసం ప్రతినిత్యం శ్రమించిన డాక్టర్ సర్దార్ లచ్చన్న ను ఆదర్శంగా తీసుకొని నేటి నాయకులు సమాజ సేవ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వము నుంచి రెండు రోజుల క్రితం ఉత్తర్వులు రావడం జరిగిందని అయ్యినపటికి బి సి లకు చెందిన నాయకులు పెద్దఎత్తున పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్రం రాకముందే సమాజం, ప్రజల కోసం పోరాడిన వ్యక్తి వెనుకబడిన తరగతులలో వున్నారు అంటే చాలా గొప్ప విషయమని, నేటి సమాజంలో ఇంత అభివృద్ధి చెందుతున్న అలాంటి నాయకున్ని ఆదర్శంగా తీసుకుని సమాజం కోసం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ .... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోనే మొదటిగా డాక్టర్ సర్దార్ గౌతు లక్షన్న జయంతి ఉత్సవాల నిర్వహించుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బీసీల అన్ని రకాలుగా అభివృద్ధి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమని, ముఖ్యమంత్రి మద్యం పాలసీలో సంస్కరణలు తీసుకొచ్చి మద్యం దుకాణాలకు సంబంధించి గీత కార్మికులకు మద్యం షాపుల లో 10 శాతం రిజర్వేషన్ కల్పించి, లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బీసీలు తల ఎత్తుకునే విధంగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్య మంత్రి ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతపురం జిల్లాకేంద్రం లో బీసీల భవనం నిర్మాణం, గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు బీసీలకు ఉన్నటువంటి సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ముఖ్యమంత్రి ఈ సమస్యల పై సానుకూలంగా స్పందించారని తెలిపారు. పట్టణంలో 40 సెంట్లు స్థలంలో బీసీ భవన్ నిర్మాణానికి, డాక్టర్ సర్దార్ గౌతు లక్షన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని బీసీ నాయకులకు సూచించారు. వచ్చే సంవత్సరం నాటికి జిల్లా కేంద్రంలో బీసీ భవనం నిర్మాణం పూర్తి చేసి, బి సి భవనం నందు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాల నిర్వహించుకోవడంతో పాటుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని బి సి నాయకులకు తెలియజేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ ... దేశం కోసం ప్రజల కోసం అంకితభావంతో అనేక పోరాటాలు చేసి గొప్ప నాయకుడు, సమాజంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి డాక్టర్ సర్దార్ గౌతమ్ లక్షన్న పనిచేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా "బారువ" అనే సముద్రపు ఒడ్డున ఉండి మేజరు పంచాయతీగా ఎదిగిన గ్రామంలో చిట్టియ్య, రాజమ్మ దంపతులకు గౌతు లచ్చన్న 1909 సంవత్సరం ఆగస్టు 16వ తేదీన జన్మించారని, 2006 ఏప్రిల్ 19న మరణించడం జరిగిందని తెలిపారు.గౌతు లచ్చన్నసాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్, సర్దార్ గౌతు లచ్చన్నని తెలిపారు.1935లో కాంగ్రెస్ సోషల్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా వ్యవహరించారని. రాష్ట్రంలో ఎన్నో రైతు ఉద్యమాలు నడిపారని 1940 సంవత్సరం లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టయిన గౌతు లచ్చన్న మూడేళ్లు జైలు జీవితం గడిపారని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న 98 సంవత్సరాలు వృత్తి రాజకీయ నాయకుడుగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గీత కార్మికులకు లైసెన్సుల ఇవ్వడం జరుగుతుందని, అక్కడ వెళ్లి తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని, ఇకమీదట గీత కార్మికులకు సంబంధించిన దుకాణాలకు సంభందించి లైసెన్సులు జిల్లా కలెక్టర్ నుండి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, జిల్లా అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. పట్టణంలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న విగృహం ఏర్పాటు చేయాలని ఉద్యోగస్తుల స్టేట్ ప్రెసిడెంట్ జి. నాగభూషణం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఈడికి సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఏ. ఈశ్వరయ్య, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కె. కొండన్న, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్సీ. పరమేశ్వర్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. నాగభూషణం, ఈడిగ భవన అధ్యక్షుడు నాగేశ్వరావు, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్ర గౌడ్ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ వసతి గృహాల చదువుతున్న బాలికల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ శాఖ,సహాయ బి సి సంక్షేమ అధికారిణి సుభాషిణి,అధికారులుసిబ్బంది బి సి కులాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రూ. దాదాపు 30 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా

## - రెవెన్యూ అధికారులకి ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

## ,- చివరికి రంగంలో దిగి అడ్డుకున్న తనపల్లి, గ్రామ ప్రజలు





**తిరుపతిరిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 16:** తిరుపతి రూరల్ మండలం తన పల్లి గ్రామ లెక్కల సర్వే నెంబర్ల లోని 228, 229/2లలో 0.65 సెంట్లు, 0.14 సెంట్లు మొత్తం 79 సెంట్లు దాదాపు రూ. 30 కోట్లు విలువ చేసేకాలువ పరంబోకి, ధర్మ తోపు ప్రభుత్వ భూమిలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా ప్రహరీ గోడ కట్టడం తో పాటు యదేచిగా రెండు షెడ్లు వేసిన సంఘటన నిదానంగా వెలుగులోకి వచ్చింది. తనపల్లి గ్రామ ప్రజలు తెలిపిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... తాత ముత్తాతల నుండి ప్రభుత్వ కాలువ, ధర్మ తోపుగా పిలవబడే ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా కబ్జా చేయడం దారుణం అన్నారు. అంతేకాకుండా ఆ కాలువ చుట్టూ ప్రహరీ గోడ కట్టి రెండు షెడ్లు కూడా నిర్మించడం బాధాకరమన్నారు. ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుందని పలు పర్యాయాలు ఫిర్యాదులు చేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రూ. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుంటే ఇటు రెవెన్యూ అధికారులు అటు ప్రభుత్వ యంత్రాంగం నిద్రమత్తులో ఉండడం వెనుక రెవెన్యూ ప్రభుత్వ అధికారుల హస్తం ఉంది ఏమోనని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం ప్రభుత్వ కాలువ లో నిర్మిస్తున్న ప్రహరీ గోడను వెంటనే డెమోలిస్ చేయాలని లేని పక్షంలో ప్రభుత్వ కాలవ ఎదుటనే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తన పల్లి గ్రామ ప్రజలు హెచ్చరించారు. అయితే ఇందుకు మీడియా మిత్రులు రెవెన్యూ విఆర్ఓ ను వివరణ కోరగా అది ప్రభుత్వ కాలువ పరంబోకు అని మూడు రోజులు సెలవులు రావడంతో వెనువెంటనే ప్రహరీ గోడ కట్టుతున్నారని త్వరలో ఉన్నత అధికారుల రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు ఆ ప్రహరీ గోడలను డెమోలిస్ చేస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వ కాలువలో నిర్మాణాలు చేపడుతున్న పనులను వెంటనే ఆపాలని గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో శనివారం నిర్మాణ పనులు చేస్తున్న ఆ ప్రైవేట్ వ్యక్తి ఫోన్లోనే కూలీలకు సంబంధించిన మేస్త్రి కి ఫోన్ చేసి వెంటనే పనులు ఆపి వేశారు. అయితే రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్న తిరుపతి రూరల్ మండలం రెవెన్యూ అధికారులు సంబంధిత క్రింది స్థాయి రెవెన్యూ అధికారులు నిద్ర మత్తులో ఉండడం పలు అనుమానాలకు తావిస్తోందని తన పల్లి గ్రామ ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణలు. అయితే రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రహరీ గోడను డెమోలిచ్చేస్తారా లేకుంటే ఆ ప్రైవేట్ వ్యక్తికి వత్తాసు పలుకుతారా. .? అనేది కొద్ది రోజుల్లో తేలనుంది.

# అభయ కృష్ణ ఆలయంలో పూజలు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## ఆలయ అభివృద్ధికి హామీ

**పెద్దపల్లి ధర్మారంఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు అనంతరం స్వామివారి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు చేసారు శ్రీకృష్ణుని ఆశీస్సులు లీలలు ఎల్లవేళలా ధర్మపురి నియోజకవర్గ ప్రజల తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు ఆలయ అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీశ్రీశ్రీ బ్రహ్మచారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ అరిగేల లింగన్న మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి కొత్త నరసిహులు ఆలయ కమిటీ చైర్మన్ బద్దం సుధాకర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగా రెడ్డి,మాజీ సర్పంచ్ సురకంటి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బద్దం లింగారెడ్డి, గోపాల్ రెడ్డి,నాగిరెడ్డి బంకుటపు కొమ్మురయ్య వెంకట్ రెడ్డి గొడుగు లక్ష్మణ్, స్వర్గం భూమేష్, సంతోష్, ఎద్దుల అంజయ్య, చల్ల గంగారెడ్డి కాంపెల్లి హనుమంతు, మల్లేశం, మోహన్ రెడ్డి, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాలతో జగిత్యాల రెవెన్యూ డివిజన్ సిబ్బంది అప్రమత్తం

**రాయికల్ రురల్ ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల నియోజకవర్గం లోని రెవెన్యూ డివిజన్ పరిధిలో గల గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆయా గ్రామాల ప్రజలను హెచ్చరించారు నియోజకవర్గంలోని గోదావరి ఒడ్డున ఉన్న బొర్నపల్లి బీర్పూర్మండలం కమునూరు చిత్ర గూడెం తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయం పనులు చేసేవారు కానీ పశువుల కాపర్లు గోదావరి నదిలోకి పోవద్దని కడెం ప్రాజెక్టు నుండి నీరువదులుతున్నారని ఆయన తెలిపారు ఇలా ఉండగా రాయికల్ తాసిల్దార్ ఉదయ్ కుమార్ దాసరి పద్మయ్య గిరిధవార్ తన బృందంతో బోర్నపల్లి తదితర గ్రామాలలో సందర్శించి ఆ గ్రామస్తులకు భారీ వర్షాలున్నాయి అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరించారు అలాగే రాయికల్ పెద్ద చెరువులోకి నీరు వస్తుందని ఏ సమయంలో నైనా ఇటిక్యాల రాయికల్ మధ్యలో గల ఉగి వాగు పై నీరు ప్రవస్తుందని ఆ వంతెన పై చెట్టు కొట్టుకు రావడంతో మండల తహసీల్ గిదవారు దాసరి పద్మయ్య ఆదేశాలతో దానిని ఇటిక్యాల నరసయ్య ఆధ్వర్యంలో పోకిలింన్గ తో తీసివేయడం జరిగింది జగిత్యాల నిర్మల్ మధ్యలో గల ఈ వంతెన పై బస్సులకు ప్రధాన రహదారి ఇక్కడ వర్షాలా తో రాయికల్ చెరువు నుండి నిరు అధికంగా వస్తే ఈ రహదారి బంధు ఉంటుంది ప్రయాణికులు గమనించగలరు

# చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసకులను అరెస్టు చేయాలి

## డిమాండ్ చేసిన బీసీ,దళిత సంఘాల నేతలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ధర్మారం ఆగస్ట్ 16 (రిపబ్లిక్ న్యూస్)**



నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోసి గ్రామంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని స్వల్పంగా ధ్వంసం చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామని విగ్రహ ధ్వంస కులను వెంటనే అరెస్టు చేయాలని బీసీ,దళిత సంఘాల నాయకులు బొల్లి నందయ్య, సుంచు మల్లేశం, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ పెరుక బానేశ్, చొప్పదండి మల్లేశం,ఏదుల్ల ప్రభాకర్,క్షాంపెల్లి రాజయ్య, రజక సంఘము మండల అధ్యక్షులు గుడికందుల ఎల్లయ్య కాల్వ నర్సింగం అర్ధవెల్లి రాము కాల్వ మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తొలి భూస్వామ్య పోరాటానికి నాంది పలికిన వీర వనిత, ఆధునిక సామాజిక పరిణామానికి నాంది పలికిన ధైర్య శీలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈమె భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాంది పలికిన వీర వనిత అని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తి వనిత ఇలాంటి తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాలను భవిష్యత్తులో ఎవరు ధ్వంసం చేసినా కఠినమైన చట్టాలను అమలులోకి తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# ఉప్పొంగి ప్రవహిస్తున్న పాలవాగు

## - వరద ఉధృతికి కొట్టుకుపోయిన అక్కేపల్లి పాలవాగు బ్రిడ్జి

## - వంతెనను పరిశీలించిన బిజెపి నాయకులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**
**ఆగస్టు 16. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**



చెన్నూర్ మండలంలోని అక్కేపల్లి వద్ద ఉన్న పాలవాగు బ్రిడ్జి రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి సగం కూలిపోయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి, ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని స్థానికులు పేర్కొన్నారు. కాలేశ్వరం లేద అటు వైపు వెళ్ళివచ్చే చెన్నూర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల రాకపోకలకు ఈ వంతెన మార్గాని వాడుతారు. వంతెన కూలిన విషయం తెలియక వాహనదారులు, వరద ఉధృతికి కొట్టుకపోయే ప్రమాదం ఉంది. అందులో పడి ప్రాణనష్టం జరిగితే ఎవరిది బాధ్యత? ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి. రాకపోకలు నిలిపివేసి, బ్రిడ్జ్ కి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కోరుట్లలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

## చిన్ని కృష్ణుని వేషాధారణలో ఆకట్టుకున్న చిన్నారి ఆరాధ్య

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 16 (రిపబ్లిక్ న్యూస్)**



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను కోరుట్ల పట్టణంలోని పలు పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు. కొంతమంది వారి చిన్నారులను పెద్దాపూర్ ఇస్కాన్ టెంపుల్ కు తీసుకెళ్లి కృష్ణుడు గోపికా వేషధారణలో తయారుచేసి మురిసిపోయారు. చిన్నారులను అందంగా గోపికమ్మ కృష్ణయ్య లాగా తయారు చేసే క్రమంలో తల్లిదండ్రులకు తీవ్ర శ్రమ కలిగిన కానీ ఆనందంగా ఒక్కొక్క అలంకరణ చేసి బుల్లి కృష్ణయ్యను చూసి సంబరపడిపోయారు. కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో బండి ఆరాధ్య కృష్ణుని వేషాధారణలో ముస్తాబై ఇలా మీడియాకు చిక్కింది. వారి తల్లిదండ్రులు బండి హేమలత తరుణ్ కుమారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# కూటమి తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలకు మంగళం

- **ఆడబిడ్డ నిధి, యువతకు నిరుద్యోగ భృతి ఏదీ?**
- **ఉచిత బస్సు ప్రయాణమంటూనే ఆంక్షలా?**
- **కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు**
- **పోలీసుల ఉదాసీనతతోనే మొన్న తన్మయి..నేడు శ్రావణి మరణాలు**
- **శ్రావణి ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలి**
- **ఎమ్మెల్యేల చేతుల్లో కీలుబొమ్మలుగా పోలీసులు**
- **జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**




**అనంతపురం ప్రతినిధి,ఆగస్టు16,(రిపబ్లిక్ న్యూస్):**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిగజారి మాట్లాడారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. "సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం ఇస్తున్నామనడం సిగ్గుచేటు..సీఎం స్థాయిలో ఉండి ఇలా మాట్లాడతారా? యువతకు మీరిచ్చే సందేశం ఇదేనా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందిన చంద్రబాబు ప్రతి విషయంలోనూ ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తోందన్నారు. తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రెండో ఏడాదిలో కోతలు, ఆంక్షలు పెట్టి పథకాలు అమలు ప్రారంభించారని విమర్శించారు. తొలి ఏడాది చంద్రబాబు ఇచ్చిన హామీల విలువ అక్షరాలా రూ.80 వేల కోట్లని తెలిపారు. ఆ మేరకు ప్రజలకు బాకీ పడ్డారని తెలిపారు. కూటమి రెండో ఏడాది పాలనలో అన్నదాత సుఖీభవ ప్రారంభిస్తే అందులోనూ కోతలు పెట్టారన్నారు. ఎన్నికలకు ముందు రూ.20 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేంద్రంతో కలిపి రూ.20 వేలు అంటున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో 7 లక్షల మందికి కోత పెట్టారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు ఆంక్షలు పెట్టడం దారుణమన్నారు. కనీసం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఫ్రీబస్సు పథకం అమలు చేసినట్టుగా కూడా ఇక్కడ చేయడం లేదన్నారు. అంతర్ రాష్ట్ర సర్వీసులు, ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్, లగ్జరీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. చివరకు తిరుమలకు వెళ్లేందుకు కూడా మహిళలకు అవకాశం లేకుండాపోయిందన్నారు. ఇదంతా ఎవరిని మోసం చేయడానికని ప్రశ్నించారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఈ పథకం ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. కేవలం ఆర్భాట ప్రచారాల కోసమే చంద్రబాబు పరిమితం అవుతున్నారని మండిపడ్డారు.

### పోలీసుల ఉదాసీనత వల్లే శ్రావణి ఆత్మహత్య

చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు ప్రజాప్రతినిధుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని ధ్వజమెత్తారు.'ఇటీవల అనంతపురంలో విద్యార్థిని తన్మయి హత్య జరిగింది. ఆ రోజు పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈరోజు తన్మయి బతికుండేది. ఈ ఘటనపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగితే సీఐను సస్పెండ్ చేశారు. ఈ రోజు పోలీసుల ఉదాసీనత కారణంగా కళ్యాణదుర్గంలో వివాహిత శ్రావణి ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆడియో రికార్డులు వింటుంటే మనసుకు ఆవేదన కలుగుతోంది. శ్రావణి దీనస్థితిలో మాట్లాడింది. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో డీఎస్పీ, సీఐ వంటి ఉన్నతాధికారులు ఉంటారు. తన కుటుంబంలోని పరిణామాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని శ్రావణి ఆడియో ద్వారా స్పష్టమవుతోంది. పైగా తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా న్యాయం చేయలేదని ఆమె చెప్పింది. మరీ ఇంత దారుణమా? పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడితే అక్కడున్న అధికారులు విచారణ చేస్తారని చెబుతున్నారు. నిజంగా అక్కడ పోలీసుల వల్ల ఆమెకు న్యాయం జరిగి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేదా? శ్రావణి మృతిపై సమగ్ర విచారణ చేయాలి. ఉదాసీనంగా వ్యవహరించిన పోలీసులు ఎవరు? తెలుగుదేశం నాయకులు ఎవరో బహిర్గతం చేయాలి. వారిపై చర్యలు తీసుకోవాలి" అని అనంత డిమాండ్ చేశారు.

### ఎక్కడ చూసినా కబ్జాలు, మద్యం విక్రయాలు

జిల్లా కేంద్రం నుంచి అన్ని నియోజకవర్గాల్లోనూ కబ్జాల పర్వం కొనసాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. "ఎక్కడ చూసినా బహిరంగంగా మద్యపానం జరుగుతోంది. హోటళ్లు, సోడా బంకుల్లోనూ మద్యం సేవిస్తున్నారు. మద్యం షాపులన్నీ ఎమ్మెల్యేల చేతుల్లో ఉండడంతో పోలీసులు పట్టించుకోవడం లేదు. పోలీసులకు శాంతిభద్రతలు పట్టించుకునే తీరిక లేదు. సాక్షాత్తూ ఎస్పీ మాట వినే పరిస్థితిలో కూడా కింది స్థాయి పోలీసులు లేరు. ఎవరైనా.. ఎక్కడైనా ఫ్లెక్సీలు కట్టాలంటే అధికార పార్టీ నేతలు అభ్యంతరం చెబితే చాలు సీఐ స్థాయి అధికారులే వెళ్తున్నారు. ఇందుకింత దిగజారి ప్రవర్తిస్తున్నారు? అని అనంత ప్రశ్నించారు.

# మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పింఛన్ లు అమలు చేయాలి

## సెప్టెంబర్ 3న మహాగర్జన ను విజయవంతం చేయాలి -ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

**తాండూరు ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)**






తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పింఛన్‌దారులను మోసగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. శనివారంవికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో సీతారాంపేట్ గగ్ రాణి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వికలాంగుల మరియు చేయుత పింఛన్దారుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ..రాష్ట్రంలోని పింఛన్‌దారులను సీఎం రేవంత్‌రెడ్డి మోసగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు, ఆసరా పింఛన్ రూ.4 వేలు ఇస్తామని హామీనిచ్చారని..19 నెలలు దాటినా అమలు చేయట్లేదని విమర్శించారు. పింఛన్‌దారులకు అందాల్సిన సొమ్ము.. నెలకు రూ.వెయ్యి కోట్ల చొప్పున ఇప్పటివరకు రూ.20 వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత ఉన్న వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.అధికార పక్షం అన్యాయం చేస్తుంటే ప్రతిపక్షం నోరు విప్పడం లేదని మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో చేయూత ద్వారా పెన్షన్ తీసుకుంటున్న లబ్దిదారులను ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా లబ్దిదారులకు నాలుగు వేల రూపాయలు చెల్లిస్తామని .. ఆ తర్వాత విస్మరించిందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేదన్నారు.నవంబర్ మొదటివారంలో పెన్షన్ తో పాటుపది నెలల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెంచిన పెన్షన్లు ఇవ్వకపోతే వికలాంగుల సమాజాన్ని చేయుత దారులను అందర్నీ మరో ఉద్యమానికి మానసికంగా సిద్ధం చేయడానికి ఎమ్మార్పీఎస్ బాధ్యత తీసుకుంటుందని అన్నారు.నవంబర్ 26న పెన్షన్ దారుల పోరాట దినంగా ప్రకటించి..వికలాంగులు, చేయూత పెన్షన్ దారులతో చలో హైదరాబాద్ కు పిలుపునిస్తామన్నారు. ఇందిరా పార్క్ దగ్గర వికలాంగుల మహా గర్జన వేలాది మందితో నిర్వహిస్తామని మందకృష్ణ స్పష్టం చేశారు

# ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలి

## - దసలి పట్టు రైతులను అటవీ అధికారుల దాడుల నుండి రక్షించాలి

## - కోట శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టాగ్స్

## - ఆదివాసి హక్కుల రక్షణకు ఐక్య ఉద్యమాలు : తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని, వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహించి, ముగింపు సందర్భంగా కోటపల్లి మండలం లోని సూపాక గ్రామంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్మ పున్నం అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఆదివాసి హక్కుల కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, ఐక్యరాజ్య సమితి చెప్పిందని, దానినీ సమీక్షించడం కోసం ఒకరోజు ఉండాలని ఆగస్టు 9 నీ ఆదివాసి హక్కుల రక్షణ దినంగా పాటించాలని సూచించింది అని పేర్కొన్నారు. కానీ భారతదేశంలో ఉన్న పాలకవర్గాలు ఐక్యరాజ్యసమితి చెప్పినటువంటి హక్కులను కాపాడట్లేదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ను సైతం హరించి వేస్తున్నాయని, దానిలో భాగంగా నే అటవీ హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కుతూ, అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం 2023 నూతన అటవీ సంరక్షణ చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఆలోచన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో దసలి పైన ఆధారపడి దీవిస్తున్న ఆదివాసి రైతులు సుమారు 700కు పైగా ఉన్నారు. 90 సంవత్సరాలు కాలంగా దీనిపైన ఆధారపడి జీవిస్తున్నారు, ఇలాంటి









ఆదివాసి రైతులను అటవీ శాఖ అధికారులు అడవిలో ఉన్న నల్లమందుల పైన పట్టుపురుగులను పెంచి ప్రభుత్వానికి ఆదాయం అందిస్తున్న ఆదివాసుల పైన ఇంత ఘర్షంగా వ్యవహరిస్తూ, ఉంటే ఈ ప్రభుత్వాలు చూస్తూ ఊరుకోవడం దుర్మార్గం, పట్టుపురుగులను చంపడం, రైతులను బంధించి భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రపంచంలోనే మంచి నాణ్యమైన పట్టు దారాన్ని అందిస్తుంది ఇక్కడ ఆదివాసీలే అని అన్నారు. జీవో 49 నీ తాత్కాలికంగా నిలపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసేంతవరకు పోరాటాలు చేపట్టాల్సినటువంటి అవసరం ఉందనీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీలు ఉన్నచోట మాత్రమే అడవి ఉందని, ఆదివాసీలు లేని చోట అడవి లేదని దీనిని ప్రజలంతా గమనించాలని కోరారు. ఆదివాసి హక్కుల రక్షణకు కు ఆదివాసులు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్) రాష్ట్ర నాయకులు నెర్పల్లి అశోక్, జిల్లా నాయకులు తలండి ముత్తయ్య, మడే వెంకటస్వామి, తలండి మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సంకే రవి, కిసాన్ మిత్ర జిల్లా కోఆర్డినేటర్ సిడం రమేష్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చందు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దాగం వలిహైదర్, మాజీ ఎంపీటీసీ తిరుపతి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మాజీ ఉప సర్పంచ్ తలండి శంకర్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఉమారాణి, ఆదివాసి నాయకులు సిడం సమ్మక్క, మాయక్క్, భాగాల రాజేందర్, సంపత్, రాజేష్ వివిధ గ్రామాల ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.

# "అక్రమం సక్రమం అయ్యి జి. వి.మాల్ ఓపెనింగ్ కు సిద్ధం అయిన వేళ"

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు16 (రిపబ్లిక్ న్యూస్)**




తీసుకుందేమో ఇంటి అనుమతులు కట్టిందేమో కమర్షియల్ బిల్డింగ్. అద్దెకు ఇచ్చిందేమో జీవి మాల్ కి ఎటువంటి అనుమతులు తీసుకున్నారో ఎలాంటి కట్టడాలు కడుతున్నారో కూడా చూడని మున్సిపల్ అధికారులు. కనీసం పార్కింగ్ లేదు ఫైర్ అనుమతులు లేవు ఏదైనా జరిగితే బలి అవ్వాల్సింది, ప్రజలు చుట్టూ పక్క కుటుంబాలేనా ! ఓపెనింగ్ కి సిద్దం గా ఉన్న జివి మాల్ కి కూతవేటు దూరంలో చెత్త గోడౌన్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం.అన్ని తెలిసి మళ్ళీ అన్ని అనుమతులు ఉన్నాయని ఊదర కోడుతూ ఓపెనింగ్ కు సిద్ధం అయిన బిల్డింగ్తీసుకున్నది మూడు ఫ్లోర్ల బిల్డింగ్ అనుమతి కట్టింది 5 అంతస్తులు కడుతుండగా చోద్యం చూసిన మున్సిపల్ అధికారులు. 5 వ అంతస్తు వేస్తున్న సమయంలో అక్రమం అని పెట్టిన స్లాబ్ సెంట్రింగ్ సైతం తీసివేసి వెళ్ళిన అధికారులు మళ్ళీ అటువైపు చూడని వైనం.దీని బట్టి 1,2 రోజుల్లో అక్రమం సక్రమం అయ్యిందన్నమాట.ఈ విధంగా వ్యవస్థలు కళ్ళు మూసుకుని పనిచేస్తుంటే అక్రమాలు సైతం అక్రమాలు అవుతాయి అనడం అతిశయోక్తి కాదేమో !

## గౌతు లచ్చన్న జీవితం ఎంతో మందికి అదర్శం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు16 (రిపబ్లిక్ న్యూస్)**



గౌతు లచ్చన్న ఎంతో మందికి అదర్శమని, నేటి సమాజం లచ్చన్న చేసిన సేవలు, పోరాటాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం ఉదయం కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలు వేసి అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్. సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమర యోధుడే కాకుండా, శ్రామికులకు అండగా నిలచి, బలహీన వర్గాల ప్రజల అస్తిత్వాన్ని, హక్కులను అందించడానికి పోరాటం చేశారని, గౌతు లచ్చన్న మాటలు, విధానాలు మనకు ప్రేరణనని, యువత ఆయన ఆలోచనను, సేవాభావాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సంబంధాల అధికారి డాక్టర్ రజియా షబీనా, విఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాల్ సేవలు ఆదర్శనీయం





**అనంతపురం ప్రతినిధి,ఆగస్టు 16,(రిపబ్లిక్ న్యూస్ ):** నగరంలోని కోర్ట్ రోడ్ లో ఉన్న పీస్ మెమోరియల్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల పాల్ ని వెల్ఫేర్ అసోసియేషన్ వారుసన్మానించారు. షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతల పాల్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ సేవా పథకాన్ని పొందిన సందర్భంగా చింతల పాల్ ని ఘన సత్కారం నిర్వహించారు. స్టేట్స్ సెక్రటరీ శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా ప్రెసిడెంట్ కృష్ణమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం పాల్ యొక్క సేవా దృక్పథాన్ని మంచితనాన్ని సేవా గుణాన్ని అందరూ అభినందించారు. పాల్ ని సన్మానించడం శుభ పరిణామమని అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కటారి గోపాల్, వైస్ ప్రెసిడెంట్ పుష్పలత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుజాత, టీచర్ సుభాషిణి,హెడ్మాస్టర్ దేవ కుమారి,జిల్లా ట్రెజరర్ నరేష్, శ్రీరాములు, లేబర్ ఆఫీసు డిపార్ట్మెంట్ రాధా,జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలస్వామి, తిమ్మరాజు, కటారి ఆనంద్, టీచర్ నరసింహులు, రిపోర్టర్ నరసింహులు, సోషల్ వర్కర్ శ్రీదేవి,విజయకుమార్, జిల్లా సంఘ సలహా సభ్యులు లెక్చరర్ నాగభూషణం, అడ్వకేట్ రంగనాయకులు, ఎక్కలూరు పుల్లయ్య, కొడిమి సూరి, ప్రతాప్, రాజు, కటారి శ్యామ్, కటారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొని సభా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వర్కింగ్ ప్రెసిడెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు











**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 16, (రిపబ్లిక్ న్యూస్):**
మండలంలోని కొత్తపేట గ్రామ శివారులోని శ్రీకృష్ణ మందిరం వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామున కృష్ణుడి విగ్రహానికి అభిషేకాలు అర్చకులు నిర్వహించారు. అనంతరం పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. యాదవ సంఘం నాయకులు కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొన్నారు. గుత్తిలోని మనోసత్రం నుంచి గాంధీ సర్కిల్ రాజీవ్ నగర్ సర్కిల్ మీదుగా కొత్తపేట వరకు టాక్టర్ పై కృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ఊరేగింపు చేశారు. భజనలు చేస్తూ, మేళాలతో, మహిళలు కోలాటం చేస్తుండగా కొలువై ఉన్నా కృష్ణుని ఊరేగింపు కొనసాగింది. ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ దేవరకొండ కౌసల్య ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులయ్యారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కొండ పైకి పోటెత్తిన భక్తులు





**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 16** చౌడేపల్లి మండలంలోని రాజనాలబండ ఆలయం వద్ద ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి కొండపై శ్రావణ శనివారం పురస్కరించుకుని భక్తులు ఆలయానికి పోటెత్తారు. సుమారుగా 4 వేల మంది భక్తులు మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకుని మొక్కలు చెల్లించుకున్నారు. రేపు ఆలయము తిరునాళ్ళతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాలతో రాయికల్ మండల్ రెవెన్యూ సిబ్బంది అప్రమత్తం



**రాయికల్ రురల్ ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ పరిధిలో గల గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆయా గ్రామాల ప్రజలను హెచ్చరించారు నియోజకవర్గంలోని గోదావరి ఒడ్డున ఉన్న బొర్నపల్లి చిన్న బెల్లాల పెద్ద బెల్లాల తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయం పనులు చేసేవారు కానీ పశువుల కాపర్లు గోదావరి నదిలోకి పోవద్దని కడెం ప్రాజెక్టు నుండి నీరువదులుతున్నారని ఆయన తెలిపారు ఇలా ఉండగా రాయికల్ తహసీల్దార్ ఉదయ్ కుమార్ దాసరి పద్మయ్య గిరిధవార్ తన బృందంతో బొర్నపల్లి తదితర గ్రామాలలో సందర్శించి ఆ గ్రామస్తులకు భారీ వర్షాలున్నాయి అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరించారు

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ రవీందర్





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 16 (రిపబ్లిక్ న్యూస్)** భారీ వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని మద్దుల, తాళ్ళ చెరువు ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ పర్యటించి, చెరువుల ప్రాంతాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఆ ప్రాంతాలలో ఎవరు వెళ్ళకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. లోతట్టు ప్రాంతాల్లో, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ ముందస్తు చర్యలలో భాగంగా వరద బాధితులకు పునరావాస కేంద్రముగా కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా మరేదైనా కారణం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తినా కోరుట్ల మున్సిపల్ కార్యాలయములో 24/7 హెల్ప్ డెస్క్లు ఏర్పాటు చేశామని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఈ క్రింది మున్సిపల్ అధికారుల నెంబర్ లను వినియోగించుకోవాలని కోరారు. 9949565606, 9849907961, కంట్రోల్ రూం నెంబర్ 9100039255 ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గ్రామ, మండల కమిటీలను వెంటనే పూర్తి చేయాలి

### : ఎమ్మెల్యే జయసూర్య



**నందికొట్కూరు , అగష్టు 16, (రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ కమిటీలను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య నాయకులను ఆదేశించారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో నియోజకవర్గ నాయకులతో నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ దేవుళ్ళ మురళి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండల, గ్రామ అనుబంధ కమిటీలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, పార్టీ చేపట్టే కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం గా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు రవీంద్ర రెడ్డి, మహేశ్వరరెడ్డి, జమీల్, మీనాక్షిదేవి, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారం లో వలస కార్మికుడి మృతి

**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 16**



కోళ్ల ఫోరం లో వలస కార్మికుడు ఆకస్మికంగా మృతి చెందిన సంఘటన శనివారం చౌడేపల్లి మండలం లో చోటు చేసుకుంది. మండలం లోని కాగతి పంచాయతీ సమీపంలో ఓ ప్రైవేటు కోళ్ల ఫారం ఉంది ఆ కోళ్ల ఫారం లో గత మూడు సంవత్సరాలుగా ఛత్తీస్గఢ్ కు చెందిన నందకుమార్ యాదవ్ 35 అనే వలస కార్మికుడు పనిచేస్తున్నాడు శనివారం మూర్ఛ వ్యాధి రావడంతో కోళ్ల ఫారం లో పనిచేస్తున్న కూలీలు అతన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

## రాయికల్ మండలంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**రాయికల్ రురల్ ఆగస్ట్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు చెర్లకొండపూర్,మైతపూర్, తదితర గ్రామాల్లో చిన్నారుల కృషుడు గోపికలు వేషధారణ గ్రామాల ప్రజలను ఆకట్టుకున్నారు కృషుడు జన్మదినం సందర్భంగా చెర్లకొండపూర్ గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు







## గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -హెచ్చరించిన తహసీల్దార్



**రాయికల్ రురల్ ఆగస్ట్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని బోర్నపెల్లి గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాయికల్ ఇన్చార్జి తహశీల్దార్ ఉదయ్ అన్నారు. రాయికల్ మండలంలో బోర్నపల్లి వంతెనను శనివారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

## రాయికల్ ఎంపీడీవో చిరంజీవికి అవార్డు



**రాయికల్ రురల్ ఆగస్ట్ 16 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో బింగి చిరంజీవికి ఉత్తమ సేవలందించినందుకు గాను 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా యంత్రాంగం, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితుడిని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన రైతు మరిపెల్లి రాములు విద్యుత్ ప్రమాదానికి గురై చేతును కోల్పోగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం ఆయనను పరామర్శించారు ప్రమాద వివరాలు తెలుసుకొని ప్రభుత్వపరంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. జవ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగ్గిల సురేష్ గౌడ్, ఎల్లేటి మహిపాల్ రెడ్డి, గోపు సురేష్, రాజేందర్, గంగరాజాం ఉన్నారు.

## మొక్కలు చెల్లించిన భక్తులు

**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ ) ఆగస్టు 16**



చౌడేపల్లిలోని మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలోని వళ్ళీ దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్యస్వామి ఆలయంలో శనివారం ఆడికృతిక వేడుకలు అత్యంత ఘనంగా జరిపించారు. స్వామి వారిని అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. భక్తులు కావిళ్ళు చెల్లించి మొక్కలు చెల్లించుకున్నారు.

## భార్యను అనుమానంతో గొంతు కోసి చంపిన భర్త

**బంగారుపాళ్యం**
**(రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 16**



చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం కొదలమడుగు బీసీ కాలనీలో వివాహిత దారుణ హత్య తన భార్యపై అనుమానంతో భర్త హరిబాబు తన భార్య ప్రియాంక ను గొంతు కోసి చంపేశాడు వాళ్లకి ఒక కొడుకు ఉన్నాడునిందితుడు పరారీలో ఉన్నాడు

## 20వ తేదీన వాహనాల వేలం..

### ఎక్సైజ్ సీఐ హరి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16.**
**(ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**



ఈ నెల 20న చెన్నూరు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు, చెన్నూరు ఎక్సైజ్ సీఐ హరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ నేరాల్లో పట్టుబడిన నడిచే సామర్థ్యం గల 8ద్విచక్ర వాహనాలు ఓ ఆటో, ఓ టాటా మ్యాజిక్ తో పాటు మరో 7ద్విచక్ర వాహనాలు స్క్రాప్ రూపంలో మొత్తం 17వాహనాలను వేలం వేస్తున్నామని, వేలంలో పాల్గొనాలనే ఆసక్తి గలవారు మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించాలని సీఐ హరి కోరారు.

# చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి

## .. కర్నూలు మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## ..రాష్ట్రంలో పేరొందేలా మార్కెట్ యార్డును తీర్చిదిద్దాలి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 16(రిపబ్లిక్ న్యూస్)**

సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మార్కెట్ యార్డు సెక్రటరీ విజయలక్ష్మి.. ఛైర్మన్‌గా గోల్కొండ అజ్మత్ బీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు.

తనను నమ్ముకున్న క్యాడర్‌కు తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. టిడిపి మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హమీద్ తన గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం అజ్మద్ బీ కి ఛైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అన్నీ కలిసి రావడం వల్ల ఈ కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఎంత ఆనందం కలిగిందో.. ఈ ఛైర్మన్ పదవి వీరికి రావడం వల్ల అంతే సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. కొత్త కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేసి.. మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. గతంలో ఈ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ల పోస్టులు డబ్బులకు అమ్ముకునే వారన్నారు. తన దగ్గర అలాంటివి ఉండవన్నారు. కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తమను ముస్లింలకు దూరం చేసేందుకు కొందరు కుట్రలు



పన్నుతారన్నారు. తాము మాత్రం కుల, మత బేధాలు లేకుండా అందరినీ ఒకేలా చూస్తామన్నారు. ఇందుకు నిదర్శనమే ముస్లిం అయిన అజ్మద్ బీకి ఛైర్మన్ పదవి రావడం అన్నారు. ప్రజలు ఇది గుర్తుంచుకోవాలని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధిని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు ఇలాగే కొనసాగితే ప్రజలు కోరుకున్నవన్నీ నెరవేర్చుతామన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ ఇంకెక్కడా దొరకరని చెప్పారు. చంద్రబాబు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలిపారు. ఇక ప్రతిపక్ష పార్టీ నాయకులకు ఎలా మాట్లాడాలో ఇప్పటికీ తెలిసిరాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయస్సును ఉద్దేశించి చేస్తున్న



వ్యాఖ్యలు ఎంతో బాధాకరమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు భారీగా పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ కంపెనీ 1600 కోట్లతో పెట్టుబడులు పెడుతోందన్నారు. ఇప్పటికే ఉన్న జైరాజ్ ఇస్పాట్ స్టీల్ ఫ్యాక్టరీ కూడా తమ వ్యాపారాన్ని విస్తరించబోతుందన్నారు. ఈ ప్రాంత వాసులకు తప్పకుండా ఇక్కడ ఉద్యోగావకాశాలు దక్కుతాయని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన నాయకులు అర్షద్, బీజేపీ నాయకులు సూర్య, టిడిపి మైనారిటీ సిటీ ప్రెసిడెంట్ హమీద్, కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విలియం కేరి జయంతి వేడుకలు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 16(రిపబ్లిక్ న్యూస్)**



విలియం కేరి 264 జయంతి వేడుకలను కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. నగరంలోని కిడ్స్ వరల్డ్ భవనంలో జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈవేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి విద్యా సంస్థల అధినేత తెలుగు దేశం పార్టీ నేత కేవి. సుబ్బారెడ్డి, కార్పోరేటర్ పద్మలత రెడ్డి, మన్సూర్ అలీఖాన్,బందెల రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విలియం కేరి గొప్పతనాన్ని ఆయన చేసిన సేవలను జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రవికుమార్ వివరించారు. విలియం కేరిబైబిల్ అనువాదంలో, విద్యలో మరియు సామాజిక సంస్కరణలలో గొప్ప కృషి చేశారని కొనియాడారు. బైబిల్ మిషన్ ఏఓ బందెల రాజు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రవికుమార్ ను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు పాస్టర్లకు, విలేకరులను సన్మానించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం భోజనం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్ రాజేష్ క్రిష్టఫర్, సుధీర్ కుమార్, ప్రసాదరావు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్ కోరకు ధరఖాసల అహ్వానం

**నంద్యాల, ఆగస్టు 16, (రిపబ్లిక్ న్యూస్):**పేద బలిజ మెరిట్ విద్యార్థులకు అందించే స్కాలర్షిప్స్ కోసం అర్హుల దరఖాస్తు చేసుకోవాలని రాయల్ అఫసియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గం శనివారం తెలిపారు. విద్యార్థులకు తాము చదువుతున్న కోర్సులో 80% మార్కులు ఉండాలన్నారు. నంద్యాల జిల్లాలో ఈ క్రింది రోపా కార్యవర్గ సభ్యుల నందు అప్లికేషన్లు ఇవ్వబడును. ఆగస్టు 30వ తేదిన దరఖాస్తు గడువు ముగుస్తుందన్నారు.

**విద్యార్థులు క్రింది సర్టిఫికేట్లు జతపరచవలెను:** విద్యారులు గరిరి0చి చదివిన కోర్సులు మార్కుల జాబితా, ప్రస్తుతము చదువుతున్న స్టడి సర్టిఫికేట్, ప్రస్తుతం కళాశాల ఫీజు రసీదు, కుల ధృవీకరణ పత్రం, ఇన్‌కమ్ సర్టిఫికేట్, రేషన్ కార్డు, స్టేడెంట్ ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ ప్రింట్, రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు. విరాలకు జనార్ధన్,శ్రీనివాసులు, మల్లికార్జున, సుబ్బరాయుడు 9440420389, 9885763763, 9246279444, 9849152599 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# సర్దార్ గౌతు లచన్న జయంతి ఘనంగా నివాళులు

## జాతీయ స్వాతంత్రోద్యమ యోధుడు ఆంధ్ర రైతోద్యమ రథ సారథి

## బడుగు బలహీన వర్గాల నాయకుడు :ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, ఆగస్టు 16, (రిపబ్లిక్ న్యూస్):**




జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో శ్రీకాకులం జిల్లాలో గౌతు లచ్చన్న ప్రజలందరికీ దిక్సూచిగా నిలిచారు. గౌతు లచ్చన్న గారు ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడ్డ మహనీయుడు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం."దేశ స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాక, రైతు%-%కూలీల సంక్షేమం కోసం చేసిన పోరాటం గౌతు లచ్చన్న మహోన్నత యక్తి అని కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలను, మార్గాలను ఆదర్శాలను ఆకర్షితుడై స్వాతంత్ర పోరాటంలో భాగంగా అనేక ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారని నిజాయతి పరుడైన మంచి రాజకీయ నాయకుడిని అనేక మార్లు లోక్ సభకు ఎన్నికయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, సూర్య మౌళి పిజిఆర్ఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు ,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం భద్రతా అధికారి ఎస్పి చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పథకం

**అమరావతి, ఆగస్టు 16( రిపబ్లిక్ న్యూస్):**



పోలీసు శాఖలో విశిష్టమైన సేవలు అందించి, భద్రతా విధుల్లో అద్భుత ప్రతిభ చాటిన ఎస్పి చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పోలీస్ మెడల్ లభించింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కేంద్ర హోంశాఖ శౌర్య సేవా పతకాలను ప్రధానం చేయగా, రాష్ట్రానికి చెందిన ఇద్దరు అధికారుల్లో భద్రయ్య ఒకరు. గత పదేళ్లలో ఎనిమిది సంవత్సరాలు వరుసగా అత్యున్నత సేవలకుగాను గుర్తింపు పొందిన ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత భద్రతా ముఖ్య అధికారి హోదాలో కొనసాగుతున్నారు.ప్రకాశం జిల్లా అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామం లో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన భద్రయ్య స్వయం కృషితో అంచలంచలుగా ఎదిగారు. ఈయన తల్లిదండ్రులు ఆదెయ్య, అలివేలమ్మలకు నలుగురు కుమారులు, కుమార్తె సంతానం కాగా భద్రయ్య అందరికంటే చిన్నవాడు.స్వయంకృషితో ఎదిగిన భద్రయ్య 1991లో పోలీసు శాఖలో చేరి, సున్నితమైన, సంక్లిష్టమైన విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో కీలక బాధ్యతలు, పుష్కరాలు, రాజధాని అమరావతి శంఖుస్థాపన, అంతర్జాతీయ సదస్సులు, బాంబు నిర్వీర్యం వంటి విభాగాల్లో ప్రతిభ చాటారు. అమెరికా, యుపి రాష్ట్రాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఆయన, ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో చాంపియన్‌గా నిలిచి, రెండు బంగారు పతకాలు గెలుచుకున్నారు. భద్రయ్య గౌరవానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచర అధికారులు అభినందనలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత అవగాహన

**నంద్యాల క్రైం, ఆగస్టు 16, (రిపబ్లిక్ న్యూస్):**



పట్టణ కేంద్రమైన నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి వాహనాలలో ప్రజలను లేదా ఇతర సరుకులను రవాణా చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా రోడ్డు ప్రమాదాల జరగడం వల్ల గాయపడ్డమే కాకుండా చనిపోయే ప్రమాదం ఉంది. తద్వారా మీరు మీ కుటుంబం నష్టపోవడమే కాకుండా ఇతర కుటుంబాల వారిని కూడా తీరని నష్టం లోటు ఏర్పడే అవకాశం ఉంది. కావున వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాటు పెంచడం, ప్రమాదాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు

**నంద్యాల క్రైం, ఆగస్టు 16, (రిపబ్లిక్ న్యూస్):** ప్రతి శనివారం "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం" నిర్వహించబడుతుంది. ఈ సందర్భంలో డీఎస్పీ ఆళ్లగడ్డ ప్రమోద్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రేవనూరు కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి




ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా, ఓవర్ స్పీడ్, ఓవర్



లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# తిమ్మాపురం గ్రామంలో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణాష్టకం వేడుకలు వైభవంగా నిర్వహించారు











**మహానంది ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్):-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పురోహితులు ఆర్.రఘు కుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.సాయంత్రం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో మంద జనార్ధన్ గెలుపొందగా సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి రూ.1016 అందజేశారు.అనంతరం శ్రీకృష్ణ ఉత్సవమూర్తికి కనుల పండుగగా మేళ తాళాల నడుమ గ్రామోత్సవ నిర్వహించారు. గ్రామోత్సవం వెంట బోడెద్దుల భవ్య చిన్నారుల కోలాటం ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టీచర్ మద్దిలేటి, మునిస్వామి,కనమర్లపూడి రామకృష్ణయ్య,టీచర్ మద్దిలేటి,వెంకటేష్ యాదవ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జూపాడుబంగ్లా తహశీల్దార్

## : ఉత్తమ అధికారులుగా జూపాడుబంగ్లా రెవెన్యూ అధికారులు



**జూపాడుబంగ్లా, ఆగస్టు 16, (రిపబ్లిక్ న్యూస్) :**79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలకు నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో రోడ్లు మరియు భవనాల మంత్రివర్యులు .బీ.సీ.జనార్దన్ రెడ్డి,కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా జూపాడుబంగ్లా తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఉత్తమ రెవెన్యూ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జూపాడుబంగ్లా తహశీల్దార్ వి.చంద్ర శేఖర్ నాయక్ తో పాటుగా రెవెన్యూ సిబ్బంది ఏ.యస.ఓ ఏ.హనుమంతు, సీనియర్ సహాయకులు సరళ మరియు తాటిపాడు గ్రామ రెవెన్యూ అధికారి డి.బాలక్రిష్ణ లకు మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. శనివారం తహశీల్దారు కార్యాలయ సిబ్బంది,గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, డీలర్లు మరియు గ్రామ రెవెన్యూ సహాయకులందరూ వారికిఅభినందనలు మరియు శుభాకాంక్షలు.





# శ్రీకృష్ణుని కృప అందరిపై ఉండాలని కోరుకున్నా

## ః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి: ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ లోని రాధా కృష్ణ సమేత అష్టసతులను ఎమ్మెల్యే ఆరణ శ్రీనివాసులు శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ ప్రతినిధులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గోకులాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మున్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రతినిధుల తీసుకున్న చర్యలను ఆయన అభినందించారు. తిరుపతి నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీకృష్ణుని కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరణి జగన్, రాజా రెడ్డి, జీవకోన సుధా, బాబ్జీ, రాజేష్ ఆచ్చారీ, మునస్వామి, పురుషోత్తం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No :2023/87888

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ,సురేష్ షెట్కర్ నారాయణఖేడ్, జుక్కల్ శాసనసభ్యులు, పట్లోళ్ల సంజీవరెడ్డి, తోట లక్ష్మి కాంతారావు, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ పట్టణం లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ మరియు నగేష్ కుమార్ షెట్కర్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు గారి జన్మదిన సందర్భంగా వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపినా లినారాయణ ఖేడ్,జుక్కల్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి,తోటలక్ష్మీకాంతరావు . పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం లో వారితో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ ను గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నల్లవాగు ప్రాజెక్ట్ లోకి ఎంత మొత్తం లో నీరు నిల్వ అయ్యిందని అధికారులతో కలిసి నేడు నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,శంకర్ ముదిరాజ్, శ్రీను పాటిల్ మాజీ సర్పంచ్, జ్ఞానేశ్వర్ పాటిల్,జైరాజ్, పురుషోత్త%శీ%,కృష్ణ,తదితరులు ఉన్నారు.

## గుజ్జుల నాయకత్వంలో పెద్దపల్లిని కైవసం చేసుకుంటాం
### -ఘనంగా మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణారెడ్డి జన్మదినం..

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)**



భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి నాయకత్వంలో పెద్దపల్లిలో కమలం జెండా ఎగురవేస్తామని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం గుజ్జుల 66వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో కార్యకర్తలు, అభిమాను వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా భారీపూలమాలతో ఆయనను సన్మానించారు.
ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, నిజాయతి, నిబద్ధత, క్రమశిక్షణ గల బిజెపి పార్టీలో పనిచేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. అందుకుతగ్గట్టే ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా దేశంకోసం ధర్మంకోసం పనిచేసే కార్యకర్తలతో కలిసి పనిచేయడానికి మించి ఇంకేమీ ఆశించగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనపట్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు చూపిస్తున్న ప్రేమకు నిజంగా పేర్కొంటూ ఉద్వేగానికి లోనయ్యారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మరోసారి ప్రకటించారు. అంతకుముందు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ గుజ్జుల కట్ చేశారు. జెండా చౌరస్తాలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సంధ్యారాణి, పల్లె సదానందం, పర్స సమ్మన్న, వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, జంగా చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జకి దిలీప్ కుమార్, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, రాజం కొమురయ్య, మౌటం నర్సింగం, చాతరాజు రమేష్, బంద కరుణాకర్, అమిరిశెట్టి రమేష్, తూడి రవీందర్, అడిచర్ల స్వతంత్ర్య కుమార్, మోర మనోహర్, మేరుగు రవీందర్, ఊషణ అన్వేష్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, వేల్పుల లక్ష్మినారాయణ, పాల్గొన్నారుధర్మారం మండల కేంద్రంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ధర్మారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి ,యాళ్లతిరుపతి రెడ్డి మేడ వేణి శ్రీనివాస్ దేవి రాజలింగు లక్ష్మణ్, బాలకృష్ణ, గోనె సాయికృష్ణ, దేవి వీరేశం,నాడెం మల్లేశం, బాల్ రెడ్డి, పల్లె లక్ష్మణ్, కర్రలక్ష్మిణ్, వెంకటేశం, సాయిరాం, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, సది, మేడి రమేష్,తదితరులు పాల్గొన్నారు

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన అంగడి రాజు(26) కుటుంబ కలహాలతో, జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ వివరాల ప్రకారంగా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన మృతుడు అంగడి రాజు తన భార్యతో జరిగిన గొడవల కారణంగా మనస్థాపానికి గురై, జీవితంపై విరక్తి చెంది ఈనెల 14 న ఎండపల్లి గ్రామ శివారులో పురుగుల మందు తాగగా, చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుని తండ్రి అంగడి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగర్ వెల్లడించారు

## సంగారెడ్డిలో కల్వర్టు కూలి..
### వాహనదారులకు పెనుముప్పు -కాలనీ వాసులు ఆవేదన



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి పట్టణం 9వ వార్డులోని వివేకానంద నగర్ కాలనీలో కల్వర్టు కూలిపోయి ప్రమాదకరంగా మారింది. దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టు మధ్యలో ఏర్పడిన పెద్ద గొయ్యిలో వాహనాల చక్రాలు ఇరుక్కుపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమీపంలోనే ఈ సమస్య ఉన్నందున, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కల్వర్టును సరిచేయాలని వారు కోరుతున్నారు.

# రాయికల్ లో దొంగల ముఠా అరెస్ట్

### 12 తులాల బంగారం( ఐ 10)కారు15000 నగదు 3 సెల్ ఫోన్లు స్వాధీనం

**రాయికల్ పట్టణం ఆగస్టు 16. ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఈరోజు సమాచారం మేరకు సీఐ జగిత్యాల రూరల్ మరియు రాయికల్ ఎస్సై తమ సిబ్బందితో కలిసి రాయికల్ శివారులోని దేవి లలిత టెంపుల్ సమీపంలో మామిడి తోటలో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రాయికల్ పిఎస్ లో జరిగిన(6) కేసులలో దొంగతనం సంబంధించిన 12 తులాల బంగారం 15000 రూపాయలు నగదు మూడు సెల్ ఫోన్లు మరియు నేరాలకు ఉపయోగించిన (ఐ10)కార్ ను స్వాధీన పరుచుకున్నారు నిందితులందరూ ఒక ముఠాగా ఏర్పడి జగిత్యాల. రాయికల్. మల్యాల. భూపాలపల్లి. భద్రాచలం మరియు పరిసర ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసిన వారు వీరు 30 కి పైగా దొంగతనం కేసులలో నేరస్తులు.
నిందితుల వివరాలు.
1. వనం పాపయ్య తండ్రి నరసింహ 25 సంవత్సరాలు ఎస్టి ఎరుకల గ్రామం మండల పల్లి మండలం దమ్మన్నపేట జిల్లా భద్రాద్రి
2. వనం రాము తండ్రి నరసింహ 28 సంవత్సరాలు ఎస్టి



ఎరుకల టీఆర్ నగర్ జగిత్యాల
3. దాసరి రవి తండ్రి నాగయ్య 37 సంవత్సరాలు ఎస్టి ఎరుకల టి ఆర్ నగర్ జగిత్యాల
4. జగన్నాథం కృష్ణ తండ్రి నాగయ్య 45 సంవత్సరాలు ఎస్టి ఎరుకల బాన్సువాడ ప్రస్తుతం నివాసం హైదరాబాద్( పరారీలో కలదు ) వీరిపై అలవాటుపడ్డ నేరస్తుల కింద సీడ్స్ ఓపెన్ చేసి నిగా పెట్టడం జరుగుతుంది. ఈ యొక్క దోపిడీ దొంగల ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్



సుధాకర్.ఎస్ఐలు సదాకర్. సుధీర్ రావు. మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ సుమన్ లను జగిత్యాల డిఎస్పి రఘు చందర్ గారు అభినందించారు అలాగే చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసు సిబ్బందికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి విలువైన ఆభరణాలు నగదు భద్రంగా ఉంచుకోవాలి కొత్త వ్యక్తులు కనబడినచో పోలీస్ స్టేషన్లో తెలుపగలరు అని సూచించారు

## కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో అంబరాన్నంటిన కృష్ణాష్టమి వేడుకలు...
### ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు, విద్యార్థుల వేషధారణలు.









**తాండూరు ఆగస్టు 16 (రిపబ్లిక్ న్యూస్)**

తాండూరు పట్టణం లోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం స్కూల్ ఆవరణలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా స్కూల్ విద్యార్థులు చిన్ని కృష్ణులుగా, గోపికలుగా వేషాధరణలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. వేషధారణలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. కలియుగ దైవం శ్రీకృష్ణుని జన్మ పై ప్రదర్శించిన నాటకం అందర్నీ కనువిందు చేసింది మరోవైపు ఉట్టి కొట్టే కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. జై బోలో కృష్ణ, హరే కృష్ణ ,కృష్ణ అంటూ విద్యార్థులు ఉట్టి కొట్టినారు.
ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తామని అన్నారు. శ్రీ కృష్ణుడు కలియుగ దైవమని, ఆయనను ప్రతి ఒక్కరూ దైవంగా కొలుస్తారని అలాంటి కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సతీష్ ,మల్లేశం, వెంకటేశం, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపుపై తాడోపేడో తేల్చుకుందాం

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16రిపబ్లిక్ న్యూస్**

నారాయణ ఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం లోని తడ్కాల్ గ్రామంలో దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సన్నహక సదస్సు సమావేశంలో మాట్లాడారు. పెన్షన్ల పెంపు కోసం రేవంత్ రెడ్డి సర్కార్ తో తాడో పేడో తేల్చుందామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. అందుకోసం సెప్టెంబర్ 9 తేదీన హైదరాబాద్లో సభపెట్టామని వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కంగి మండల పరిధిలోని తడ్కల్ లోని దేవి ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సన్నహక సదస్సు సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నానని సెప్టెంబర్ లోపు పెన్షన్లు



పెంచుతామన్న మాటకు కట్టుబడి ఉండకపోతే కచ్చితంగా మీ ప్రభుత్వం గతి దిగే రోజులు దగ్గర పడ్డాయనేది గుర్తుంచుకోవాలన్నారు.
దివ్యాంగులకు, వృద్ధులకు, ఎవరు లేరనేది భావించవద్దని వీరు సంఘటితమైతే హైదరాబాద్ నగరం దిబ్బంధం అవుతుందని, అది మీరు చూడబోతారని ఆ పరిస్థితిని కోరి తెచ్చుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో ప్రశ్నించే ప్రతిపక్షం లేదని ప్రతిపక్ష నాయకుడైన కెసిఆర్ అసెంబ్లీకి రాడు, ప్రజల్లోకి వెళ్లడని ఆరోపించారు. అందుకే 50 లక్షల పెన్షన్ దారుల కోసం ఎమ్మార్పీఎస్ రోడ్డుపైకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ.6 వేలు, ఆసరా పెంఛన్లు రూ. 4 వేలు పెంచితే 20 నెలల కాలంలో ఒక్కోక్కరు. రూ. 40 వేలు వచ్చేవని, కానీ వీరికి చెందిన రూ.20 వేలకోట్లు డబ్బును రుణమాఫీ పేరుతో భూస్వాములకు కట్టబెట్టారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ కంటే, ఆంధ్రప్రదేశ్ సీఎం 100 రేట్లు బెటర్ అని ఆయన హామీ ఇచ్చిన నాటి నుంచి పెంచిన డబ్బును పెన్షన్ దారులకు అందించారన్నారు. తడ్కల్ ప్రధాన చౌరస్తాలో గజమాలతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, వికలాంగులు, వితంతువులు ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**ఆగస్టు 17రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ పట్టణంలో సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ షట్కర్ గారు మరియు గౌరవనీయ నారాయణఖేడ్ శాసన సభ్యులు శ్రీ పట్లోల్ల సంజీవరెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ కురుమ సంఘం అధ్యక్షుడు అయిన లో%శీ%డే నర్సింలు గారు మాట్లాడుతూ, కర్ణాటక మహారాష్ట్ర లో కురుమలను ఎస్టి జాబితాలో గుర్తించిన మాదిరే తెలంగాణలో కూడా "కురుమ సంఘాన్ని ఎస్టి జాబితాలో చేర్చాలని, అలాగే నారాయణఖేడ్ లో కురుమల కోసం ప్రత్యేక దొడ్డి కొమురయ్య స్మారక భవనం ఏర్పాటు చేయాలని తమరిద్వార ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని తెలిపారు. ఇప్పటికీ కురుమ కులంను అప్పటి నైజాం నవాబుల పరిపాలన కలిగిన కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని ఆయా ప్రాంతాల్లో ఎస్టి జాబితాలో ఉన్నందున, తెలంగాణలో కూడా అదే విధంగా సరిహద్దులను కలిగిన కొన్ని తెలంగాణ జిల్లాల కురుమలను ఎస్టి రిజర్వేషన్ కల్పించాలని రాబోవు భవిష్యత్తు తరాలకు మా కురుమ సమాజం యొక్క బిడ్డలకు విద్యా, ఉద

## కల్హేర్ మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించండి: -కల్హేర్ ఎస్సై మధుసూధన్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై మాట్లాడుతూ
భారీ వర్షాల నేపథ్యంలో కల్హేర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్. మధుసూధన్ రెడ్డి సూచించారు. వర్షపు నీరు వంతెనల పైనుంచి ప్రవహిస్తున్నప్పుడు దాటవద్దని హెచ్చరించారు. వాగులు, కాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందున జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించాలని కోరారు.